

పార్టీలో చేరిన మహిళలతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

# 200 మంది బీఆర్ఎస్‌లోకి..

అడ్డగుట్ట, అక్టోబర్ 22 : రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా అవతరించనుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్టలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తుకారాంగేట్ గడ్డమీది బస్తీ, శాంతినగర్, వెంకట్‌నగర్ ప్రాంతాలకు చెందిన మహిళలు, ఇతర పార్టీల నేతలు రమాదేవి, పద్మ, సద్గుణ, భారతమ్మ, ఎల్లమ్మ, ఖాజాలతో పాటు సుమారు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి కేసీఆరే సీఎం కావాలి

- అజ్మీర్ దర్గాలో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రార్థనలు



కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 22 : రాజస్థాన్‌లోని అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాలో దట్టీని సమర్పించిన అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ మూడోసారి బాధ్యతలు చేపట్టాలని కోరుతూ ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సర్వమతాలకు సమప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, సీనియర్ నాయకులు నూర్, సయ్యద్ రియాజ్, యునూస్, ఆషూ, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ

# కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 22: కార్యకర్తలతోనే పార్టీ బలోపేతమవుతుందని, కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష అని స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని గంగారం విలేజీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. గంగారం విలేజీలో అన్ని మౌలిక వసతులను కల్పించి ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు గొప్ప మనస్సుతో దీవించి మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువత స్వచ్ఛందంగా పార్టీలోకి రావడం సంతోషంగా ఉన్నదని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్, బీజేపీ ఖాళీ అయ్యిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బీఆర్ఎస్‌లో ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయదశమి శుభాకాంక్షలు..

జూబ్లీహిల్స్, అక్టోబర్ 22: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని కోరారు.



# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

### బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్.. బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

ముషీరాబాద్, అక్టోబర్ 22: ముషీరాబాద్ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రజలను కోరారు. ఆదివారం వడ్డెర బస్తీలో జరిగిన కార్యక్రమంలో 50 మంది స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. వల్లపు శ్రీరామ్, దండుగుల సంజయ్, కుంచపు సాయి, గడ్డం సాయికిరణ్‌తోపాటు పార్టీలో చేరిన వారందరికీ ముఠా గోపాల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకొని అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, రవి యాదవ్, శ్యామ్‌సుందర్, బొట్టు శ్రీను, యూనిస్, అబ్బు, రాజు, కిశోర్, బాబూరావు, ఆకారం శ్రీనివాస్, గురుదీప్, అస్లాం, ఖలీల్, హమ్మద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



సామూహిక ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, అక్టోబర్22: రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే ఎల్బీనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ పరిధి సాయిరాంనగర్ కాలనీ గణేశ్ పార్క్‌లో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పవన్‌పురి కాలనీ, న్యూమారుతినగర్ కాలనీ, శిఖరాఎన్‌క్లేవ్, రాఘవేంద్రనగర్ కాలనీ వాసుల సామూహిక ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్బీనగర్ అభివృద్ధికి ఇప్పటికే వందలకోట్లు నిధులు తెచ్చి అనేక అభివృద్ధి పనులు చేపట్టి ఓ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఇంకా లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి ట్రంక్‌లైన్ల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సాయిరామ్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్ల కృష్ణారెడ్డి, కార్యదర్శి చంద్రపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులను ఖరారు చేసుకోలేని దుస్థితి

- ఎల్బీనగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పరిస్థితి

సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేయడంలో భయపడుతున్నాయి. అక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి, తమ పార్టీల నుంచి ఎవరు పోటీ చేసినా.. ఓడిపోవడం ఖాయమని ఆయా పార్టీలు భావిస్తున్నాయి. దీంతో ఆ రెండు పార్టీలు అభ్యర్థుల పేర్లను ప్రకటించేందుకు వెనుకా ముందాడుతున్నాయి. తాజాగా.. బీజేపీ 52 మందితో మొదటి ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. అందులో ఎల్బీనగర, మలక్‌పేట నియోజకవర్గం అభ్యర్థుల పేర్లు ప్రకటించలేదు. స్థానికంగా ఉండే నాయకుల్లో ఈ విషయంపై తీవ్ర చర్చ నడుస్తుంది. స్థానికులకు కేటాయిస్తారా..? స్థానికేతరులకా..? అనే అంశంపై ఆ పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు. ఒకపక్క బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతూ.. చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. ఎల్బీనగర్‌లో జరిగిన అభివృద్ధిని స్వయంగా చూస్తున్న ప్రజలు.. బీఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

# ఆ పార్టీలతో ఒరిగేదేమీ లేదు..

- కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, అక్టోబర్ 22: మతతత్వ బీజేపీ, చేతగాని కాంగ్రెస్ పార్టీలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ఒరిగేదేమి లేదని, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై నేడు బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, రంగారెడ్డినగర్, గాజులరామారం డివిజన్లకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే వివేకానంద్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సమాజ సేవలో ఆశ వర్కర్లు

- రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానంద



ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానంద

కవాడిగూడ, అక్టోబర్ 22: సమాజ సేవలో ఆశ వర్కర్లు, జీహెచ్‌ఎంసీ శానిటరీ వర్కర్లు, పోలీసులు, నర్సులు, పోస్ట్‌మెన్, ఆటో డ్రైవర్లు ముందుండటం అభినందనీయమని రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానంద అన్నారు. ప్రతి సంవత్సరం రామకృష్ణ మఠం అన్ని సాంప్రదాయాలు, ఆచారాలతో చాలా గొప్ప స్థాయిలో దుర్గామాత పూజలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని దోమలగూడ రామకృష్ణ మఠంలో దసరా పండుగ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్‌టౌన్, ఆరోగ్య శాఖ సమన్వయంతో దేవీ శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆశ వర్కర్ల సేవలను గుర్తించి.. 100 మంది ఆశ వర్కర్లను పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటి, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ పద్మ, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్‌టౌన్ ప్రతినిధి సీమా, భక్తులు ప్రేమ్‌జీ, ఆర్టీఎన్ జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.